# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*



ఈమని శంకర శాస్త్రి, ఎల్లా వేంకటేశ్వరరావు గార్ల కచ్చేరి - DEC 16. SEE P. 3. / THYAGARAJA DAY : JANUARY 5, 1985 SEE P. 20

TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960

FIRST CLASS

TO:

DECEMBER 1984 | 4

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

సంపుటి: 1 డిసెంబరు '84 సంచిక: 12.



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Ram A. Manchi
(212) 232-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Dr. Kidambi Raghunath
Editor, 1 Wood Lake Drive
Piscataway, NJ 08854.
(201) 463-0876.


పాఠకులకు క్రిస్మస్-నూతన సంవత్సర శుభాకాంక్షలు.
1985 మీకు దిగ్విజయం కావాలి.


## The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి


## ఉత్తరాలు

1. శ్రీ జొన్నాడ రామకృష్ణగారికి,
కుమార్ గారి కుటుంబ సభ్యులతో కలసి నేను మీ నవంబరు 10వ తేదీ కార్యక్రమమునకు వచ్చి, స్త్రీ పురుషులు, బాలబాలికలు అంతా ఎంతో ఉత్సాహముతో, ఆనందముగా, ఎంతో బాధ్యతగా అన్ని కార్యక్రమములూ నిర్వహించుట చూచి నేను చాలా ఆనందించినాను. తెలుగు భాష రాని దేశములో మీరంతా ఎంతో వ్యయప్రయాసల కోర్చి తెలుగుభాషను మరువ లేదు. మాతృభాష, మాతృదేశము, వేదమాత, కన్నతల్లిని మరువక ముందు ముందు ఇంక ఉత్సాహముతో సంస్థను నడుపుచూ చిన్న బిడ్డలను తీర్చిదిద్దుతారని ఆశించుచున్నాను. మనది వేదభూమి, యోగ భూమి, కర్మభూమి. పవిత్రమైనది. కలి కాలములో కాలమహిమ ఏమోనన్నట్లు అనేక పాపకృత్యములు జరుగుచున్నవి. కానీ దుష్టులు కొంతమంది మాత్రమే. మహనీయులు, అవతార పురుషులు, యోగీశ్వరులు, ఋషీశ్వరులు, మునీశ్వరులు, త్యాగధనులు, ధర్మపరిపాలకులు, సత్యసంధులు పుట్టిన దేశము. ప్రతి ఒక్కరూ సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస — ఈ ఐయిదింటినీ ఆచరణ యందుంచిన మానవ జన్మ సార్ధకమగును. ప్రపంచదేశములకు ఆదర్శవంతమగును. ఇంత దూరమున నున్న మీరంతా మన దేశ గౌరవమును నిలపండి. ఆదర్శ ప్రాయులుగా జీవించుడి అని కోరుచూ ఆశీర్వదించుచున్నాను. నేను ఇచ్చట నున్నంత కాలము కృష్ణలీలలు, రామాయణమున నేర్చుకొన వలసిన సారాంశములు, నీతికథలు, భగవద్గీత యందలి ఉపదేశములు, నాకు తెలిసినంతవరకూ మీరంతా శ్రద్ధగా చదివి పురాణ గాధలు తెలిసికొందురని వ్రాసెదను. నేను నా చేతనైనంత వరకు మీ సంస్థకు సహాయము చేయవలెనని యున్నది. నా అవసరమున్న తెలియ జేయండి.

ఇట్లు ఆట్లూరి అన్నపూర్ణమ్మ — Bridgewater, NJ.

2. ప్రియ మిత్రులు, పత్రికా సంపాదకులు మరియు అధ్యక్షులకు నమస్సుమాంజలులు.
ఈ మధ్య నేను ఉద్యోగరీత్యా న్యూ ఆర్లీన్స్ తరలి వచ్చాను. పనుల ఒత్తిడి వలన నా రచనలు పంపడం ఆలస్యం అయినది. మన్నించండి. మరల సకాలంలో అందచేస్తూ నా ప్రోత్సాహాన్ని అందజేస్తాను. మన వారినందరినీ వదలి దూరంగా ఉండవలసివచ్చింది. అయినా మనస్సుకు దూరాలు అంతరాలు లేవు కదా!
అందుకే అన్నారు!—
"ఊరు విడచి - వాడ విడచి ఎంత దూరమేగినా
స్వంత వూరు అయినవారు అంతరాన ఉందురోయ్". అని —
మీచే ప్రారంభించబడిన మన పత్రిక, మన కార్యక్రమములు నిత్యం అందరికీ ఉత్సాహాన్ని కలిగిస్తున్నట్లు విని ఆనందించాను.
ఈ సారి "ఉండాలోయ్ ఉండాలి" అని అంటూ మన నిత్య జీవితంలో ముఖ్యమైన వాటిని తీసుకుని ఒక పెద్ద గేయం వ్రాశాను. నా గేయం ప్రచురిస్తే (రచనలు) ఆ పత్రిక copy పంపిస్తే సంతోషం.
అందరికీ వందనాలు. ఉంటాను

— శర్మ్మ వేణుగోపాల్, New Orleans, LA.

(ఈ శీర్షిక క్రింద మీ అభిప్రాయములను తెలియ జేయండి.)

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.

IN CO-ORDINATION WITH

ASSOCIATION OF INDIANS AT RUTGERS

Proudly present

A GRAND VEENA MUSIC CONCERT

Padmasri EMANI SANKARA SASTRY
with
Mridanga Kalaprapoorna
SRI YELLA VENKATESWARA RAO

ఓం

సగర్వంగా సమర్పించు
మహత్తర వీణా వాయిద్య కచ్చేరీ
పద్మశ్రీ ఈమని శంకర శాస్త్రి
మృదంగకళాప్రపూర్ణ
శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు

ON DECEMBER 16, 1984 at 3.00 P.M. at FOOD SCIENCES AUDITORIUM, RUTGERS (COOK COLLEGE) UNIVERSITY, NEW BRUNSWICK, NEW JERSEY
Auditorium Phone Nos. (201) 246-9219, 9329, 9084.....

Donation: $8.00 per person; $20.00 per family.
(Checks to be made out to "TANA Cultural Fund"; tax-deductible)

FOR FURTHER INFORMATION CALL:
Dr. D.R.K. Murthy, (201) 297-3107 or Dr. K.V. Rao, (718) 886-4647.

Coffee/Tea and snacks will be available.

################################################################################

Directions: New jersey turn pike exit 9 to 18 west(North) to route 1 south; 287 to 1 south, 440 south to 287 north to 1 south, GSP to 1 south:
ON ROUTE 1 SOUTH AFTER SEARS IN NEW BRUNSWICK TAKE EXIT TO COLLEGE FARM ROAD. BEAR RIGHT AND AFTER 2/10 of a mile find the auditorium on your right.
ON ROUTE 1 NORTH AFTER ROUTE 130 intersection and J&J personal products exit to college farm road and follow the above directions.

---

సంగీత జ్ఞానము, భక్తి వినా సన్మార్గము గలదే — త్యాగరాజస్వామి

• 3 LOCATIONS • CALL FOR HOURS

**AMERICA INDIA TRADERS INC.**
INDIAN GROCERIES

**ISELIN HOURS**
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

***WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!***

**Sign Of AIT Quality Products**

**NEWARK**
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
**(201) 374-7878**

**NEW YORK**
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
**(212) 349-6378**

**ISELIN**
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
**(201) 283-2142**

038450285

# రక్తాక్షి దీపావళి కార్యక్రమము - సమీక్ష - శ్రీ రామ్మోహన్ అమ్మనమంచి - కార్యదర్శి

మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆకస్మిక మరణము వల్ల నవంబరు 3న జరుగవలసిన రక్తాక్షి దీపావళి కార్యక్రమము నవంబరు 10వ తేదీన జరిగినది. ఇందువల్ల కార్యక్రమము కొంచెము మార్చవలసివచ్చినది. ముందుగా మన సంఘ సభ్యులు, ఆచార్యులు శ్రీ ఆనంద మోహన్ గారు శ్రీమతి గాంధీ గురించి మాట్లాడుతూ, నవంబరు 14వ తేదీ బాలల దినోత్సవము గాబట్టి, యువతకు ఆమె జీవితములో ఎంత ప్రాధాన్యము యిచ్చినదో, ఆమె నుండి మనము నేర్చుకొనవలసిన విషయములను చక్కగా వివరించి, ఆమె మరణమునకు సంతాపము తెలియజేశారు. అధ్యక్షులు జొన్నాడ రామకృష్ణ గారు ఆహూతులను ఆహ్వానిస్తూ ఆరోజున కార్యక్రమము రెండు భాగములుగా వుంటుందని, మొదట శ్రీమతి గాంధీ సంస్మరణ, ఆ తరువాత తెలుగు యువజన సమాఖ్య చేత సాంస్కృతిక కార్యక్రమము జరుగుతుందని అన్నారు. ఇప్పుడు మన ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ యువతకు ప్రతినిధి గావున మన భారత దేశము ఒక అధ్యాయము ముగిసి మరో అధ్యాయములో ప్రవేశిస్తున్న విధంగా తెలుగు కళా సమితిలో కూడా యువతకు ప్రాధాన్యత, ప్రోత్సాహము యివ్వవలయునని, ఆరోజు కార్యక్రమము అందుకు ప్రాతిపదిక అని కూడా అన్నారు. అనంతరము, డా. రఘునాథ్ ముఖ్యాతిథులు డా. బాలాంత్రపు రజనీకాంతరావు గారిని పరిచయం గావించారు. రావుగారు వీనుల విందుగా తమ రచించిన పద్యములను, గేయములను, పాటలను, గానం చేశారు. ఆయనకు హార్మోనియం మీద డా. కే.వి.ఆర్. చారిగారు, తబలా పై చి. శరత్ మునికొట్ల అనుసరించారు. తరువాత శ్రీ వేమూరి కృష్ణ గారిచే నిర్వహింపబడిన చిత్రకళాప్రదర్శన డా. రజనీకాంతరావు గారు ప్రారంభించారు. సుమారు 16 మంది కళాకారులు ఇందులో పాల్గొన్నారు. మన సమితి మొట్టమొదట సారిగా నిర్వహించిన ఈ ప్రదర్శన ఎంతో బాగుందని పలువురు అభినందించారు. ముందు ముందు మరిన్ని ప్రదర్శనలను ఏర్పాటు చేసి మనలో వుండే చిత్రకళా నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం కల్పించడానికి ప్రయత్నం చేయాలి.

తరువాత యువజన సాంస్కృతిక కార్యక్రమము, Master Ceremonies కుమారి కళ్యాణి మోహన్ (యువజన సమాఖ్య కార్యదర్శి) ప్రార్థనతో ప్రారంభమయినది. డా. వెంపటి చిన్న సత్యం గారివద్ద కూచిపూడి శిక్షణ పొందిన బాలికలు కుమారిలు రాజి బండారు, సుమని దాట్ల, మాధవి మండూరు, మధురవాణి, లక్ష్మి రావు, మాలా సత్యనారాయణ పుష్పాంజలి నృత్యం చక్కగా ప్రదర్శించారు. తరువాత దేశీయ పౌరాణిక దుస్తులలో దీపావళి గాథను చి. మాధవ్ తాడికొండ శ్లోకములలో వివరించగా చిరంజీవులు లత తాడికొండ, గౌతమీ రావు, రజిత భావరాజు, వసుధ భావరాజు, వాసవి కొండిశెట్టి, పద్మ జొన్నాడ, రవి శాస్త్రి, సరోజా శాస్త్రి, మధు జొన్నాడ నటించి చూపారు. ఆ వెనుక హైదరాబాదు ఆకాశవాణి గాయని శ్రీమతి వీరా పిట్టంపల్లి గారు మనోహరంగా గానం చేశారు. ఆ వెనుక కుమారి సుచిత్ర శనగవరపు చక్కగా భరతనాట్య ప్రదర్శన గావించింది. పిమ్మట కుమారిలు లక్ష్మీ రావు, విద్యా నటరాజ్ వీణావాదన చేశారు. వీరు శ్రీమతి అంబరావు గారి శిష్యురాండ్రు. ఆ వెనుక శ్రీ సత్యం శిష్యురాండ్రు : చిరంజీవులు రేఖ దయానిధి, పద్మ జొన్నాడ, ఉష రఘునాథ్ సుధరమణి, స్వప్న శనగవరపు కూచిపూడి పద్ధతిలో జతిస్వరం నాట్యం ప్రదర్శించారు. ఆ తరువాత యువజన సమాఖ్య అధ్యక్షులు చి. మధు జొన్నాడ, తమ సమాఖ్య ఉద్దేశ్యములను తెలుపుతూ ఎక్కువమంది యువజనులు అందులో సభ్యులుగా చేరి ముందు ముందు కార్యక్రమములలో పాల్గొనగలగాలని ఉద్బోధించారు. పిమ్మట ఆచార్య ఆనందమోహన్ బహుమతి ప్రధానము గావించారు. శ్రీ అమ్మనమంచి రామ్మోహన్ వందన సమర్పణ గావించారు. ఆరోజున డా. రజనీకాంతరావు గారికి ఒక కృతజ్ఞతా ఫలకమును కూడా సమర్పించబడినది.

అటు పిమ్మట షడ్రసోపేతమైన విందుభోజనము జరిగింది. విందుభోజనము ఏర్పాటు చేసిన, శ్రీమతులు విజయ చలికొండ, ప్రభ రఘునాథ్, సావిత్రి జొన్నాడ, వసు రావు, భారతి భావరాజు, భారతీ కొండిశెట్టి, పద్మ అయ్యల, నిర్మల అక్కపెద్ది, సత్య అయ్యల, మాధవి వేమూరి, గౌరి మానికొండ, రాధ బులుసు, ఇందిర కార్లి, జ్యోతి రావు గారలకు కృతజ్ఞతలు.

చిత్రకళాప్రదర్శనలో పాల్గొన్న శ్రీమతులు భారతీ భావరాజు, అంబా రావు, వసుంధర తాడికొండ, అరుణ మునికొట్ల, చంద్రావతి రామనాథం, కుమారి ఉష రఘునాథ్, చిరంజీవులు శ్రీకర్ శాస్త్రి, మధు జొన్నాడ, సుధీర్ కొండిశెట్టి, శ్రీనివాస్ తంగిరాల, శ్రీ కృష్ణ వేమూరి, ''సచిన్'', కుమారి వేలా రామనాథం గార్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. వీరందరికీ సర్టిఫికేట్లు, బహుమతులు పంచిపెట్టబడ్డాయి.

ఈ కార్యక్రమమునకు హాలు సమకూర్చిన శ్రీ దాసు దంపతులకు, మైక్రోఫోను విషయములలో సహాయము చేసిన శ్రీ చలికొండ రామకృష్ణ, శ్రీ శనగవరపు శ్రీనివాస రావు గారలకు, స్టేజి వెనుక సహాయము చేసిన చి. శ్యామ్ అక్కపెద్ది, BCT ట్రస్ట్ గురించి మాట్లాడిన శ్రీ భావరాజు పరబ్రహ్మమూర్తి గారలకు మరొక్క సారి వందనములు.

పై సమీక్షలో పేరు ఏదైనా మరచివుంటే క్షంతవ్యులం. తెలియజేసిన మొదటి సరిదిద్దుకుంటాము.

— రామ్మోహన్ అమ్మనమంచి.

---

జనవరి 12వ తేదీన సంక్రాంతి కార్యక్రమము CONACKAMACK MIDDLE SCHOOL, PISCATAWAY, NJ, "న్యూజెర్సీ" తెలుగు సంస్కృతీ కేంద్రము ఆధ్వర్యంలో జరుగుతున్నది. మన సంఘ సభ్యులందరూ పాల్గొనగలరని భావిస్తున్నాము. ఆశిస్తున్నాము.

---

గత మూడు పత్రికల యందు "రక్తాక్షి" దీపావళికి బదులు రుధిరోద్గారి దీపావళి అని ప్రచురించబడినది. అనాలోచితముగా దొర్లిన ఈ తప్పుకు మన్నించమని కోరుతున్నాను.

— కె.ర.

---

FOR INFORMATION ON SANKRATHI CONSULT OUR OFFICE BEARERS -

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this section interesting and trivial questions are asked to sharpen your memory. You may know the answers to most of them or at least some of them - but anyway check with answers provided, with explanation.
Readers are requested to contribute to this forum.

1. Name at least three games which are won by going/moving backwards ?
2. Which is the most populated city in the world ?
3. You know 'Father-Daughter' becoming Prime Ministers (Jawaharlal Nehru and Indira Gandhi) in a country. Can you name such Father-Son or Father-daughter comination of Prime Ministers or Presidents of any other country ?
4. Longest dam (not the largest dam) - where is it and how long is it ?
5. "Rest in Peace. The Mistake Shall Not Be Repeated" is the epitah on a stone monument. Where is this and what does it reflect ?
6. Which foreign city is visited most often by U S citizens/tourists ?
7. Who is the first 'recognised' Newspaper boy?
8. America has "Hall of Fame" in almost all fields of sports and games. Is there a "Circus Hall of Fame" and if so, where is it ?
9. Who 'invented' Coco Cola ?
10. Where do you find two humped camels ?
11. When was 'Berlin Wall' built ?
12. All of us must have ridden a carousel. Where is the largest/biggest carousel in the world ?
13. "Man of Thousand Faces". who is this person ?
14. "Titanic" - th so-called unsinkable ship sank on its maiden voyage. What happened ?
15. When and where did the Miss U S A contests start ?
16. Who discovered the motion picture projector ?
17. Which is the smallest independent nation in the world ? Where is it ?
18. When was Television watch introduced into the market and by whom ?
19. All of us know or had been to A and P Supermarkets. What do A and P stand for ?
20. Which is the oldest American University ?

FOR ANSWERS: Pages 18, 19.


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

# MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

03845 0285

# KAMALA ENTERPRISES

(Indian Groceries, Video Rentals & Jewelry)

251 FRENCH STREET (Near CHICKS INN) Rt. 27

**NEW BRUNSWICK, NJ 08901**

* One Stop Shopping For All Your Daily Grocery Needs
* One Dollar Charge Per Day For Any Movie
* One Of A Kind Jewelry To Satisfy Your Taste

**YOUR SATISFACTION IS OUR PRIME CONCERN**

* Fresh Vegetables
* Opening Day Sale of Jewelry & Groceries
* Latest Video Movies In Hindi And All The South Indian Languages
* Telugu & Hindi Records And Telugu Books For Rental
* Red Carpet Service
* Well Known PRIYA Pickles
* Quality Jewelry
* Indian Sweets & Munchies

$$$$$$$$$$$$$$$$$.
**COMPETITIVE PRICES**
$$$$$$$$$$$$$$$$$

*****************
**COURTEOUS SERVICE**
*****************

++++++++++++++++
**QUALITY SUPPLIES**
++++++++++++++++




Close to Middlesex and St. Peter's Hospitals, New Brunswick Rail Road Station North Brunswick, Somerset.

####################
**HOURS OF OPERATION**

**Mon - Fri. 11am- 8pm**
**Sat,Sun &**
**Holidays 11am - 8pm**
####################

**OPENING DAY SALE**

######################
**FOR FURTHER INFORMATION**

**CALL: MR. Y.S. MURTHY**

**(201) 246-8262**
######################

## FRIENDS OF BHAGAVATULA CHARITABLE TRUST OF INDIA (BCT)

After the visit of Dr. B.V. Parameswara Rao of BHAGAVATULA CHARITABLE TRUST (BCT) on the rural development activities in India, the following network was formed in Cincinnati, OH on Sept. 30, 1984 to provide communication link.
National coordinators: Col. V. Balakrishnan, Cincinnati, Ohio; Prof. G.B. Krishnamurty, Northridge, California.
Representatives: C.R. Kakarala (Telugu Association of North America), Sham Dabadghao (Pres. India Development Service), Shrikumar Poddar (Pres. India Foundation), Harinder Lamba (Pres. India Network), Mahesh Mehta (Pres. Vishwa Hindu Parishad), Subba Reddy Chintam (Pres. Telugu Development Fund), Guy de Mallac (Editor, The ways of Peace and Service.
In addition, there are individuals like me selected from different areas to help the network. Amongst Dr. Rao's proposals, viz. 1. to return to India for good - a tough one to consider but some are thinking about it; 2. to visit his or other similar projects during our future trips - may not be too difficult to many; 3. to propose a health project described in the following pages, the third one is the one we request you to give priority.

THE PROGRAMME AS DESCRIBED BY DR. RAO

" One woman health worker would be trained for every 1000 population in 50 villages with 60,000 population. She would educate the villagers on nutrition, hygiene and sanitation - which would prevent 70% of the diseases from occurring. Even those that do occur, 70% are minor ailments, which again could be taken care of by these women workers at the village level. There would be a mobile clinic, manned by qualified and competent staff, going round the villages to treat those diseases that cannot be tackled by the village health workers. This van could be utilized as an ambulance also in cases of evergencies. (Now we have to go 40 miles for an ambulance!)

The referral hospital will be located in a 10 acre plot to be donated by the villagers. There would be a 10-bedded in-patient ward. The villagers would be made to contribute a rupee per person per month to run and maintain the facilities.

The project costs $450,000 including the running expenses for 5 years, by which time it will be self-supporting. We have commitments upto $250,000 so far including a pledge from Health Clinics Internationa, Toledo, Ohio for $80,000 in cash and $20,000 by way of equipment. Thus we still have a shortfall of $200,000.

These $200,000 could have been raised through a proposal to any foundation. But I am deliberately choosing to approach you. I am not looking for charity either. I am on the lookout for partners in our programs for progress. I am looking for those people who want to humanize human society. I am looking out for those people that are concerned about the poor and the downtrodden. I am looking out for those that want to encourage the grassroot level worker. I am looking out for those that want to be identified with the lowliest and the lost.

We, for our part, would account for every cent that is contributed. We send you regularly periodical reports to show you your dollar at work. We shall send you pictures and slides. We would have somebody come and report to you whenever possible. But more than anything else we urge you to take time out and visit us, at least during your next trip to India. Spend as much time as possible with us. In case you have time to do "something" for us, we would be doubly happy. In short, we are eager to forge companionship and partnership with you.

WHETHER YOU HAVE TIME OR NOT, HERE IS SOMETHING YOU CAN STILL DO. Would you be willing to sacrifice 69 cents (a little more than a cup of coffee, a chocolate bar or an ice cream cone) a day for the health your neglected and unfortunate brethern back home?"

Dr. Rao suggested an immediate contribution of $250 and a pledge of $250/year for the next three years. You may also want to pledge a different amount depending on your commitments. You may mail the check directly to the following organizations or to me. If you have already mailed a check to BCT we thank you on their behalf. TAX DEDUCTIBLE CHECKS TO: TANA, Attn: Dr. C.R. Kakarala, 5974 Mustang, Clinton, OH 44216 : INDIA DEVELOPMENT SERVICE, Attn: Mr. Sham Dabadghao, 2407 W. Berwyn, Chicago, IL 60625. or any of the organizations mentioned earlier.
MY ADDRESS: MURTY P. BHAVARAJU, 1061 VAIL ROAD, PARSIPPANY, NJ 07054. (201) 334-4586.

Please feel free to call me if you need more information, or if you wish to borrow the video of Dr. Rao's talk and his TV interviews in Houston and Los Angeles. Slides and other presentations on the projects of BCT are also available. .... Murty P. Bhavaraju

# కృష్ణలీలలు

—శ్రీమతి ఆట్లూరి అన్నపూర్ణమ్మ
BRIDGEWATER, NEW JERSEY.

" చేత వెన్నముద్ద చెంగల్వ పూదండ
బంగారు మొలత్రాడు పట్టుదట్టి
సందె తాయెతులును సరిమువ్వ గజ్జెలు
చిన్ని కృష్ణా నిన్ను నే చేరి కొలుతు."

కంసునిచే మధురలోని కారాగారమున బంధింపబడిన దేవకీవసుదేవులకు తనయుడై పుట్టి వ్రేపల్లెలో నంద యశోదల యింట పదునాకండు వత్సరములు చిన్నికృష్ణుడు గోపగోపికలతో, గోపబాలురతో వ్రజముందూ, వనముల యందూ యమునాతీరమున ఆడుచూ పాడుచూ అనేక దివ్య లీలలను చూపెను. పసి బాలుడుగ నున్నపుడే కంసునిచే పంపబడిన పూతన తన తల్లిరూపమున పాలియ్యరాగా చిన్ని బాలుడు రక్తమును పీల్చి నేలకూల్చగా రాక్షసరూపమున చచ్చెను. దినదినమూ పెరిగి పెద్దవాడగుచూ అల్లారు ముద్దుగా అమ్మతో దోగాడుచూ, ప్రాకుచూ, గడపలు దాటుచూ అమ్మానాన్నల వ్రేళ్ళు పట్టుకుని తప్పటడుగులు వేయసాగెను. తల్లిదండ్రులు కంసుడు పంపు దూతలబారి నుండి తప్పించుటకు ఎన్ని విధముల దాచినను దాగువాడు కాడు. వచ్చిన వారిని ముందుగా తానే పోయి పరిచయము చేసుకొనుచుండును. లోకాలకే శ్రీకరుడైన ఈ చిన్ని కృష్ణయ్యను దాచువారెవ్వరు? దోచుకొనువారెవ్వరు? అంతా ఒక లీల. ఈ రీతిగా పెరుగుచూ తలిదండ్రులెంత ఆశకట్టినా ఆగక గొల్లపిల్లలతో యమునానదీ తీరములకు ఆడుకొన వెళ్ళెడివాడు. గోవులను మళ్ళించుకొంటూ ఆవుదూడల మధ్య ఆడుకొంటూ మనోహరముగా నుండు వేళ చూచిన కన్నులే కన్నులు. ఆవుదూడలు తెలుపు. గోపాలుడు నలుపు. అవి కృష్ణుడిని విడచి వెళ్ళెడివి కావు. వాటిని సోదరులవలె బిడ్డలవలె ప్రేమించును. కృష్ణయ్య హస్తము దూడల మీద పడిన అవి మైమరచి నోరులు తెరచి తోకలెత్తి నాలుకలు చాచి కృష్ణుని మొగము, చేతులు నాకెడివి. తమ బుల్లి కొమ్ములతో ప్రేమతో గోపాలుని గ్రుమ్ముచూ నిత్యవసంత విహారమగు బృందావనమున యమునా తీర సైకతాల పైనా గోపాలురతో గోవులతో పగలూ రాత్రి యనక విహరించుచుండెను. నంద యశోదలు వెదకి వేసారి చివరకు ఎట్లో బలవంతముగా ఇంటికి తీసుకుని వెళ్ళి స్నానాదులు చేయించి వెండిగిన్నెలో పాయసము, పప్పు, పెరుగు, మీగడలతో గోరుముద్దలు తినిపించి కథలు చెప్పి నిద్రపుచ్చెడివారు. కృష్ణయ్యను విడిచి ఒక్కక్షణమయుండలేరు.

తెల్లవారి తెలవగనే తలిదండ్రులు చెప్పకనే తానే ఆవులను కోడె దూడలను పలుపులు విప్పి ఊరి పశువులు పోవు మార్గమునకు మళ్ళించి కోల భుజమున వేసుకుని ఒక తుండు తలకు కట్టుకుని గోపబాలుర మధ్య ఒక రాజు బాలసింహము వలె కనిపించెడివాడు.

పిల్లలతో వినోదముగా ఆడుచూ పాడుచూ గంతులు వేయుచూ పిల్లనగ్రోవి ఊదుచూ వెళ్ళునపుడు గోవులు గడ్డి తినుట మాని మెడలు చాచి స్తంభించినట్లు నిలచి చెవులు నిక్కబొడిచి వినుచూ ధ్యానావస్థ యందున్నట్లు కనిపించెడివి. దూడలు సహితము తల్లివద్ద పాలు త్రాగుట మాని కృష్ణగానామృతమునే గ్రోలుచున్నట్లు చూపరులకు మహదాశ్చర్యము కలిగించుచుండెడివి. ఒకపరి చిన్నికృష్ణుడు చేతిలోని కర్రను కంటికి కనిపించనంత వేగముగా త్రిప్పెడివాడు. మాకూ నేర్పమని తోటి బాలురు ప్రార్థించెడివారు. లోకాలనే తన హస్తములతో బెండువలె త్రిప్పు గోపాలుడు నేర్చినవిద్య కాదని గోపాలురకు తెలియదు పాపము! ఒక్కొక్కపరి చెట్లపై ఆడుకొనెడివారు. దొంగ తనను పట్టుటకు వచ్చిన అందకుండా చెట్టుచివరి కొమ్మలో ఉడుత నడిచినా వంగనట్టి సన్నని కొమ్మలో వుండెడివాడు. కృష్ణయ్యను పట్టుటకు వీలయ్యెడిది కాదు. విశ్వరూపమును ధరించగలడు. 'సూక్ష్మాతి సూక్ష్మ' రూపమునూ ధరించగలడు. హరిలీలలు హరికే తెలియును. అటవులలో గొల్లపిల్లలతో ఆడుచూ భుజముపై చేయి వైచి వేళాకోళము చేయుచూ క్షణములో మాయమయ్యెడివాడు. అంతలోనే మారువేషముతో వచ్చును. పిల్లలు అతనిని చూచి ఎవరో క్రొత్తవాడని పలుకరించక పోవుదురు. చిన్ని కృష్ణుడు పకపకా నవ్వుచూ 'నేనే నేనే' మీరు తెలిసికొన లేదు అని కేకలు వైచిన అంతా ఆశ్చర్యపడుదురు. పగలంతా యీరీతిగా గడిపి సాయంసమయమునకు ఏమీ ఎరుగని బాలునివలె గోపబాలురతో గోవులతో పల్లె చేరును.

ఒకొక్కదినము తల్లి గారవ జేసి అడవికి పోనీక యింటవద్ద వుంచుకొనును. ఆదినము గొల్లపిల్లలూ, గోవులూ ఎంతో విచారముగా ఒకరినొకరు మాట్లాడుకొనక ఏమీ తినక ఒక చెట్టుక్రింద ఏదో పోగొట్టుకొనిన వారివలె నుందురు. గోవులు చూడ డొక్కలు లోనికి పోయి ఒకదానిపై నొకటి తలలు పెట్టుకుని చెట్లనీడల ఆకలి దప్పు లెరుగక పరుండెడివి. ఆనంద కృష్ణుని రాకకై వేచియున్నట్టుల, విచారించుచున్నట్టుల కనిపించెడివి. ఎన్ని జన్మల పుణ్యాఫలమో? అవతారపురుషుడు వ్రేపల్లెలో పెరుగుచున్నాడు. చూచువారల భాగ్యమే భాగ్యము. ధన్య జీవులు

(వచ్చే నెలలో మరికొన్ని లీలలు).

Legal Services at Affordable Prices

**KRISHNA M. VEMPATY**

Attorney-at-Law

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

## CHILD KRISHNA S DIVINE ACTS

Mrs. Atluri Annapoornamma
Bridge Water, New Jersey.

Krishna, born to Devaki and Vasudeva in King Kamsa's prison in Madhura, and brought up in VREPALLE till eleven years by Nanda and Yasoda enlightened the cowherds' children and the youth of the village with his divine acts. AS an infant he killed the demon POOTHANA by sucking her blood when she came disguised as Yasoda to nurse Him. He grew up as an ordinary and mischievous child, but his mischief not only provided amusement to the villagers but also induced them to follow a path leading to happiness and fulfillment. When His parents tried to hide Him from the killers sent by Kamsa, He used to somehow escape and introduce Himself to them and then punish them appropriately. He played with the cowherd boys and with the cows and the calves on the banks of yamuna river day and night. He loved the cattle and they in turn loved Him. Nanda and Yasoda had tough time to catch hold of Him to feed Him. They could not live without Krishna even for a second.

In the twilight hours He took the cows for grazing along with other children. With His headgear and handstick He appeared like a princely lion among them. Whe He played the flute the cows stopped grazing and listened to His divine music. The calves too stopped drinking milk from their monthers. Sometimes Krishna moved the handstick so gast that nobody could see it. His friends asked Him to teach them how to do it. Poor creaturs! They did not understand that the technique could not be learnt. He can control the whole universe by His hand. When they played hide and seek on the trees, He hid Himself on a light branch where nobody could find Him. He can grow into a big creature and also turn Himself into a smallest object. He disappears suddenly while talking with His friends and again appear under a different disguise. When the friends tried to talk to the stranger, He reappears as Krishna and teased them for their i ignorance. His friends could not understand His activities but they loved His company. When Yasoda did not send Him to the grazing grounds, the cowherd boys and cows and the calves missed Him dearly. Though Krishna played with His compatriots as a human child His activities had a touch of divinity. He made the people around Him to love Him and made them concentrate on Him forgetting the earthly pleasures. His mischief is designed to remove ignorance and fear from them.

..... .... More in the next issue.........

(Translated from Telugu by Dr. Kidambi Raghunath, Editor, Telugu Jyothi.)

( We need your comments on this translations and your input to improve the articles. Your contributions are welcome..Editor)

---

## SMALL QUIZZES WITH BIG ANSWERS:

Contributed by: Mrs. K. Dayanidhi, New York

1. Who is he? He......... has the first of the first, has first of the last in the last and has two zeroes in the middle?
2. Can you frame up a complete sentence which contains all the 26 alphabets only once? .. Answers on P. 15 .

---

## BIG PROBLEM .. SOLVE & PROVE YOUR MITE

Three bishops earnestly tried to help three cannibals in a remote South American jungle and wanted them to come to civilized world. On their way they had to cross a deep river and luckily they found a small boat which could carry a maximum of two persons at a time. All the three bishops know how to row the boat, but amongst the cannibals only one of them knows to row the boat.

However, there is one more big problem. At no time, even for a second, the cannibals should outnumber the bishops either on the boat or on the shore. - the cannibals simply kill the bishops!

Now can your work out a plan by which all bishops and cannibals cross the river?

ANSWER IN THE NEXT MONTH'S ISSUE.

G........OOOOOOD LUCK!!!!!!!!!!!!!!!!!

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

**APPOINTMENTS CAN BE MADE IN** NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914)** 634-4004 **(evenings)**

018431284

# అమెరికా ఆచారాలు - అనుభవాలు

**PART II: DOLLARS - ATTITUDES** -- రచన: డా. వేమూరి రామకృష్ణమూర్తి, MORRIS PLAINS, N.J.

ఏ విషయమయినా "తమాషా" కోసమే చెప్తున్నాను అని ముందరే చెప్తే కొందరికి 'వెకిలి'గా కనబడవచ్చు. కానీ ఆ విషయం ఎవరినయినా బాధపెడితే 'ఏదో మొహంలే' అని అనుకోవడం వలన చాలావరకు బంధుత్వాలు, స్నేహాలు నిలుస్తాయి.

మన దేశంలోని ఏ రాష్ట్రంవారయినా ఈ దేశానికి 30 సంవత్సరముల క్రితం వచ్చి స్థిరపడ్డవారు మనకు గౌరవింపబడదగినవారు. వారి అనుభవాలు, సలహాలు మనకు మార్గదర్శకాలు. అలాకాదని ఎవరి అనుభవాలు నుండి వారే పాఠాలు నేర్చుకోవచ్చు అనుకున్నప్పుడు, ఎప్పటికప్పుడు self-analysis చేసుకుంటూ వుంటే కొంతయినా మనోధైర్యం చేకూరవచ్చు - సక్రమ మార్గం తెలుసుకోవచ్చు.

ఈ మధ్య దేవాలయాలలో కనబడిన మిత్రులు 20 ఏళ్ళనాటి వాళ్ళ dreaming dollar ఈనాడు తీసుకొస్తున్న క్రొత్త క్రొత్త సుఖాలు - తీరని మనస్తాపాలు వింటూంటే, అమెరికాలో Medical Research advance అవుతున్న కొద్దీ ఆవిర్భవిస్తున్న solutions, solutions గా కాక further advance అవుతున్న Diseases లాగా కనబడసాగాయి. ముఖ్యంగా ఈ మధ్యన ఏ పార్టీలో గానీ, "VISION OF ASIA", PITTSBURGH TEMPLE NEWS మొదలగు వాటి ద్వారా తెలువడ్డ వార్తలగూర్చి చర్చిస్తున్నప్పుడు మన సంతానం ఏవిధంగా తయారవుతున్నారో నన్న తపన ఎక్కువవుతున్నది. "మా పిల్లల చదువు సంధ్యలు ఎలావున్నా, వాళ్ళల్లో Identity problem వలన Develop అవుతున్న inferiority complex ఎలా overcome చేయించాలో అర్థం కావటంలేదు" అని వాపోతున్నవారు చాలా తరచుగా కనబడుతున్నారు.

అసలు పిల్లలకు 16 ఏళ్ళు వచ్చేవరకు వాళ్ళు అనుకరించేది, వారిపై బాధ్యత కలిగినవారు ఇద్దరే ఇద్దరు. ఒకరు తల్లిదండ్రులు. రెండు వాళ్ళ ఉపాధ్యాయులు. వీరిద్దరి బాధ్యతలు ఇంచుమించు ఒకటే. Professor భగవంతంగారన్నట్లు "ఒక తరగతిలో విద్యార్థులు తమ మేష్టారు తమకోసం పాటుపడుతున్నారని గ్రహించిననాడు, ఆ మేష్టారే Successful teacher. ఒక బాధ్యతగల ఉపాధ్యాయుడు సుమారు 40 మంది బాధ్యతగల నాయకులుగా తయారు చేయగలడని యీ విధంగా Geometric progression లాగా ఎంతో మంది నాయకులుగా తయారు కాగలరు."

— మిగతా 11 పేజీలో


EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
**Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.**

01845 1284


EVERY DAY IS A SALE DAY
EVERY DAY IS A SALE DAY
EVERY DAY IS A SALE DAY
01845 1284

అమెరికా ఆచారాలు ...(10 వ పేజీ తరువాయి)

మొట్టమొదటగా తల్లిదండ్రులు తమ భవిష్యత్తు గురించి ఖచ్చితమైన నిర్ణయము తీసుకొనగలిగి యుండాలి. ఇది నాది - నాదేశం - నా Job అన్న sincere commitment ఉన్న నాడు దానిలో తృప్తి, మానసిక నిశ్చలత కలుగుతుంది. "మేము యీదేశానికి వచ్చింది నాలుగు రాళ్ళు వెనకేసుకోవటానికి" అనుకున్నంత కాలము మనల్ని ఒంటరితనం వెంటాడుతూనే వుంటుంది. ఈ పరిస్థితులలో మనకు మన పిల్లల సమస్యలు సరిగా అర్థం కావు. మనము ఎప్పటికయినా మన దేశమునకు వెళ్ళేవాళ్ళము కదా అన్న భావన వున్నంత కాలము మనము యిక్కడి వాళ్ళలాగా ఇమకాము. వాళ్ళ సంస్కృతిని అర్థం చేసుకోలేము. మనము, మన పిల్లలూ ఇక్కడి సంస్కృతి నేర్చుకొనడములో ఒకే స్థాయిలో వున్నాము. పిల్లలకు 16 ఏళ్ళు వచ్చేటప్పటికి వారు Americans తో చేరి, వాళ్ళ అలవాట్లు, పద్ధతులు అలవరచుకుంటారేమోనన్న భయం, ఆ మార్పులకు తట్టుకోలేమోనన్న బలహీనత మనల్ని వేధిస్తుంటాయి. ఇక్కడి సంస్కృతికి అలవాటు పడాలంటే యిక్కడి వాళ్ళను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి. ఒక ఆఫీసులో సహోద్యోగులతోనే గాక పెక్కు స్వచ్ఛంద సంస్థలలో చేరి, వారిలో మనకు కూడా స్థాయి కల్పించుకోగలగాలి. కావలెనంటే Hospitals లో Volunteers చేరవచ్చును. YMCA వంటి సంఘములలో చేరవచ్చును. ఇంకా యిష్టమయితే పెక్కు Help for Handicapped సంస్థలూ వున్నాయి. ఈ విధంగా మనము యీ సంఘ ప్రక్రియలలో చేరగలుగుతే, వీళ్ళ సమస్యలు, వాటితో వాళ్ళ solutions కూడా అర్థమవుతాయి. అందులోని కష్ట నిష్ఠూరాలు కూడా తెలుస్తాయి. అప్పుడు మన పిల్లలతో వర్తించడానికి, వారిని సరియైన మార్గములో నడిపించడానికి కావలసినన్ని దారులు కనిపిస్తాయి. అంతేగానీ, యిక్కడో కాలు, అక్కడో కాలు పెట్టి ఎక్కడ బాగుంటే అక్కడ అన్న త్రిశంకు స్వర్గములో కాళ్ళు మిట్టాడుతూ వుంటే మన సమస్యలు తీరవు. మన బాధ్యతలు తెలియవు. మన పిల్లలకు మన పరిస్థితులు అర్థం కావు. కొన్ని సమయములలో విపరీత ప్రమాదాలు కూడా సంభవించవచ్చును. అలా అని ఇదొక్కటే మార్గము అని నేను చెప్పడములేదు. స్వచ్ఛంద సేవ కూడా ఇక్కడి సంస్కృతిలో ఒక భాగము, అందులో కూడా ఈ సంస్కృతిని కొంతవరకయినా నేర్చుకోగలుగుతున్నామనే తృప్తి కలుగుతుందని చెప్తున్నాను. ఏది యేమైనా యిక్కడే వుండిపోదామని నిర్ణయము తీసుకున్నప్పుడు ఇక్కడి సంఘమును, సంఘీయులను, వారి సంస్కృతిని, అందులోని సాధక బాధకాలను తప్పక అర్థం చేసుకోగలగాలి. అందుకై విధిగా ప్రయత్నించాలి.

— డా. వేమూరి రామకృష్ణమూర్తి.

**తేడా లేదు గురూ!**

చాలా పెద్ద అయ్యాక అనుకోకుండా చిన్నప్పుడు చదువు చెప్పిన మాస్టారు కనిపించారు.

"మాకు చిన్నప్పుడు హిస్టరీ, ఇంగ్లీషు చెప్పేవారు" అని పక్కనున్న మిత్రుడికి పరిచయం చేశాడు పూర్వ విద్యార్థి.

"అవును. ఆ రెంటికీ తేడా ఏమిటో మీకు బోధపడేలా చెప్పలేక పోయాను" అన్నారు మేష్టారు నిర్లిప్తంగా.



You have a friend

FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
* OUR SPECIALITY – BANKING BY MAIL *

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street
Suite 710
BRONX, NY 10451.

(212) 292-4403

0184S1284

# కక్కుర్తి

పెద్ద పోస్టాఫీసులో సాయంకాలం ఐదు దాటిన తర్వాత పని చేసే కౌంటర్ దగ్గర వాహాటే రద్దీగా వుంది. ఎవరి తొందర వారిది. కౌంటర్ వెనకాల కూచున్న గుమాస్తా మొహంలో చిరాకు అతనే కవర్లు తూయాలి. ఎన్ని స్టాంపులంటించాలో చెప్పాలి. డబ్బులు తీసుకుని స్టాంపులీయాలి రిజిష్టర్డు ఆర్టికల్స్‌కు రసీదులు రాయాలి. ముద్దర్లు వేయాలి. మనియార్డర్లు బుక్ చేసుకోవాలి. మిగిలిన సవాలక్ష సంగతులు చూసుకోవాలి. సింగిల్ క్లర్కు పాలిత రాజ్యం అది.

అతను మాటి మాటికీ తలెత్తి. కౌంటరులో నుంచి బయటికి చూస్తూ. "నో ఛేంజ్! నో ఛేంజ్ ప్లీజ్ : ఛేంజ్ తెచ్చుకోండి. ఛేంజుంటేనే ఇక్కడ ట్రాన్సాక్షన్!" అంటున్నాడు. అయిదు పైసలూ. పది పైసలూ రావలసిన వాళ్ళు చిల్లర వదులుకుంటున్నారు ఉదారంగా. ఇంకా పైన రావలసి వాళ్లు కౌంటరునుఅంటిపెట్టుకుని తమఛాన్స్ కోసం వెయిట్ చేస్తున్నారు.

క్రిష్ణారావు ఎట్లాగైతేనేం చెయ్యిలోపలకు పెట్టాడు. కవరూ. పది రూపాయలూ గుమాస్తా కందించగలిగాడు. క్రిష్ణారావుతో పాటుగా మరో ముగ్గురు కూడా తమచేతుల్ని లోపలకుపెట్టారు. ఒకరి చేతిలో ఇరవై రూపాయల నోటు. ఇంకొకరి చేతిలో అయిదు రూపాయల నోటు. మరొకరి చేతిలో రెండు రూపాయల నోటూ వున్నాయి. ముగ్గురి చేతుల్లోనూ మూడు కవర్లు

"నో. నో. నో ఛేంజ్!" పోస్టలు క్లర్కు రికార్డు వేశాడు

"ముందు ఎంతయిందో చూడండి. స్టాంపులియ్యండి ఆ తర్వాత చిల్లర సంగతి చూడొచ్చు!" ఆ గుమాస్తా కళ్ళు మిలమిల లాడాయి. చేతులు చకచక పనిచేశాయి. అతను కృష్ణమూర్తి చేతిలో వో అయిదు రూపాయల నోటు పెట్టాడు- అతని మొహమైనా చూడకుండానే— నలుగురి కవర్లూ వొకేసారి తీసుకుని. వాటిని వొకదానివెంట మరొకటిగా వెంటవెంటనే తూసేసి. ఎంతెంతకు స్టాంపులు అంటించాలో చెబుతూ. స్టాంపుల పట్టీలోనుంచి కావలసినది చింపి వాళ్ళకు ఇచ్చేశాడు- కవర్లతో సహా. ఆ నలుగురూ కొంచెం ఇవతలకువచ్చి నిలబడి నాలికతో స్టాంపుల్ని తడి చేస్తూ. తడి స్టాంపుల్ని కవర్లకు అంటించటం మొదలు పెట్టాడు.

స్టాంపు లంటించిన కవరు తీసుకుని క్రిష్ణమూర్తి కౌంటరు దగ్గరకు చేరుకునే సరికి అక్కడ రద్దీ మరింత ఎక్కువైనట్లుంది. కౌంటరులోకి చెయ్యి దూర్చడమే కష్టం అయింది. తన ముందుకు వచ్చిన స్టాంపు లంటించిన కవరును ఆ గుమాస్తా రిజిష్టరు చేసుకుని "ఎంతిచ్చారూ?" అన్నాడు యంత్రవత్‌గా.

"పదిచ్చాను!"

"నలభై పైసలియ్యండి. ఆరు రూపాయలిస్తాను!"

"లేవు."

"నాలుగూ నలభై రిజిష్ట్రీ. ఇదిగో అయిదు రూపాయల నోటు. అరవై పైసలు వస్తాయి ఇంకా మీకు!"

క్రిష్ణమూర్తి గభాలున ఆ అయిదు రూపాయల నోటు లాక్కున్నాడు. అరవై పైసలూ నాలుగు కార్డు లియ్యండి" అంటూ వాటిని తీసుకుని గబగబా పోస్టాఫీసులో నుంచి బయటకు వచ్చేశాడు.

బయట కృష్ణమూర్తి భార్య రాధామణి వెస్పా పక్క నిలబడి వుంది. దుమ్మును తిట్టుకుంటూ దోమలనుతోలుకుంటూ భర్తను చూడగానే కొంచెం విసుగ్గా "కవరు పోస్టు చేయడానికి ఇంతసేపా? అవతల సినిమా మొదలుపెట్టేయరూ?" అన్నది.

"లోపలకు వస్తే తెలుస్తుంది ఇదో ఫిష్ మార్కెట్టు" అంటూ క్రిష్ణమూర్తి వెస్పాను స్టార్ట్ చేశాడు ఆ చేపల మార్కెట్టులోనే తన వల్లో ఓ చేప పడిందన్న సంగతి అతనికి లోపల గిలిగింతలుగా వుంది జనం రద్దీ పోస్టలు క్లర్కు మతిమరుపూ తనకెట్లా లాభించాయో భార్యతో చెప్పుకోవాలని క్రిష్ణమూర్తికి మహ ఇదిగావుంది. కానీ అంతావిని "అయిదు రూపాయలకు ఆ కక్కుర్తి ఎందుకండీ?" అంటుందని భయపడి చెప్పడం మానేశాడు.

తనది అయిదు రూపాయలకు కక్కుర్తి అయితే. ఆ పోస్టలు గుమస్తాది అయిదు పైసల. పదిపైసల కక్కుర్తి. ఈ లోకంలో ఏ మగవాడి కక్కుర్తి ఆ మగవాడిది—అనుకున్నాడు.

క్రిష్ణమూర్తినీ. రాధామణినీ ఎక్కించుకుని బయలుదేరిన వెస్పా ఓవర్‌బ్రిడ్జి ఎక్కబోతూ తక్కున ఆగిపోయింది. క్రిష్ణమూర్తి దాన్ని కొంచెం సేపు లాలించాడు. కిక్ కొట్టీ కొట్టీ అలసిపోయాడు. అతని నుదురు చెమట పట్టింది. జుట్టు చెదిరిపోయింది.

"రాధా! నువ్వు ముందు రిక్షామీద వెళ్ళు. టిక్కట్లు తీసుకో. నేను దీన్ని మెకానిక్ దగ్గరకు తీసుకువెళ్ళి. రిపేర్ చేయించొస్తాను."

"రిక్షావాడు మూడో నాలుగో అడుగుతాడండీ!" అన్నది రాధామణి.

"చేసేదేముందీ - ఇంత దూరం వచ్చి మధ్యలో మానుకుంటే లాభం గూబల్లో కొస్తుంది."

"మహా ఇప్పుడు రానట్టూ?" రాధారాణి మూతి మూడు వంకర్లు తిప్పి. "తొందరగా రండి" అంటూ హెచ్చరికలు పలికి. ఓ రిక్షాను కేకేసి వాడడిగినంతకూ మనసులోనే తిట్టుకుంటూ వొప్పుకుని. సినిమా హాలు వైపుగా తరలివెళ్ళింది.

క్రిష్ణమూర్తి వెస్పాను నడిపించుకుంటూ చెమటలు కక్కుకుంటూ. ఓ రిపేరు షెడ్డు చేరాడు. మెకానిక్ అతన్ని సాదరంగా ఆహ్వానించాడు.

"ఏమిటి సార్ ట్రబుల్?"

"ఏమిటోనయ్యా. నడుస్తు నడుస్తూ దారిలో సడన్‌గా ఆగిపోయింది!"

ఆ మెకానిక్ దోస్పతీసి పక్కన పెట్టాడు. ప్లగ్‌తీసి క్లీన్ చేశాడు ఓవర్ అయిన ఆయిల్‌ని "డ్రై" చేశాడు. బండిని స్టార్ట్‌చేసి క్రిష్ణమూర్తి ముందు పెట్టాడు.

"థ్యాంక్యూ! ఎంతియ్యమంటావ్?"

"ఓ టెన్ ఇప్పించండి!"

"ఏవిటి ఈ మాత్రం పనికి పది రూపాయలా?" క్రిష్ణమూర్తి మొహం తెల్లబడింది.

"పది రూపాయలకు ఏం వస్తున్నది సార్? ఓ బీరు బాటిల్ రాదు :"

ఒక్క రూపాయి నజరాణాగా ఇద్దామనుకున్న క్రిష్ణమూర్తి. పదిరూపాయలూ సమర్పించి వెస్పాను తీసుకుని రోడ్డెక్కాడు వెనగ్గా అతనికి షెడ్డులోనుంచి మాటలు వినబడుతున్నాయి.

"నీ కక్కుర్తి కూడా! ఎందుకురా ఆయన్ని అట్టా పిండాక?"

"వారేయ్! మన టైం వొచ్చింది మనం పిండాము. ఆయన టైం వొస్తే ఆయన పిండుతాడు. ఎవుడి కక్కుర్తీ. ఎవుడి టైమూ ఆడిది!"

—కొండముది శ్రీరామచంద్ర మూర్తి

---

శ్రీను కాలేజ్ ఎగ్గొట్టి. ఆ రోజు విడుదల అయిన కొత్త సినిమాకు వెళ్ళిపోయాడు. తర్వాత వాళ్ళ ఫ్రెండ్ కలసి "సినిమా ఎలా వుంది?" అని అడిగాడు. శ్రీను ఇలా జవాబు చెప్పాడు. "అంతకంటే మన లెక్చరర్ చెప్పే పాఠమే నయం!"

— నగేష్. విజయనగరం

---

ఆరేళ్ళ హరి వాళ్ళ నాన్నయ్యతో "అన్నయ్యా క్రికెట్ ఆటలో వికెట్లను పడగొడితే మెచ్చుకుంటారు కదూ!

అవును.

మరయితే మొన్న నీవు క్రికెట్ ఆడుతున్నప్పుడు నేను ఓ రాయితో వికెట్లను పడగొడితే తిట్టావెందుకు?

మాష్టారు: ఏరా. ఎనభైలో ఇరవై తీసి వేస్తే ఎనభై యే అని అంతగట్టిగా చెప్తున్నావ్. అదెలాగ?

విద్యార్థి: "ఎనభైలో ఇరవైని తీసి. మళ్ళీ ఇరవైను వేస్తే ఎనభై యే కదా సార్!"

—వి యం. రాఘవేంద్ర. ఆదోని




For your dining pleasure

Visit

INDIA RESTAURANT
VEENA
(212) 672-0100
VEGETARIAN & NON-VEGETARIAN CUISINE
VEENA THALI ...ONLY $4.95
75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

# సన్నుతి

వేమూరి వేంకట రామనాథం

(తిరుమల తిరుపతిదేవస్థానంవారి ప్రచురణ నుండి కృతజ్ఞతలతో పునర్ముద్రణ)

## ధ్యానస్వరూపము

కరుణాంభోధి ఘనీభవించి యచలాకార మ్మిటన్ దాల్చెనో.
సురలోకాగత శాశ్వతత్వముల రాసుల్ విగ్రహ మ్మాయెనో.
స్వరపావిత్ర్యపు టాదులం దలరు నోజ స్సొల్కెనో లేశమా
త్రరుచిన్ తిర్మల వేంకటేశ్వరుడుగా ధ్యాన స్వరూపమ్ముగా.

## కొండ

అటవుల్ చీకటి గూళ్ళు కట్టికొని నీలాకాశముల్ పర్వు ప
య్యటలో మిన్కను తారకానుఖుల నెయ్యంబందు నీ కొండ లో
గిట వంతల్ వెతలన్ హరించు ద్యుతి నిక్షేపమ్ము లల్లారు. నీ
స్ఫుట దివ్యత్వ విలాస సూచనలుగా పూర్ణప్రభాహేలగా.

శీతల వాయు చాలనము చిమ్ము ప్రశాంతత. భూధరాగ్ర వి
ఖ్యాత సువర్ణదీధితు లహస్సుల గొల్పెడి ప్రౌఢిమల్. విహం
గాతి మృదుస్వనమ్ములు విహాయస వీథుల నింపు నాక సం
గీత లయానురక్తి. యుబికించును నీ వగు దివ్యతాంశముల్.

వై విధ్య మ్మొదవించు శైల శిఖర ప్రాభాత రోచిస్సులో
తీవెల్ ప్రాకు సువర్ణ రాసులును. నీ దృగ్ రేఖ లార్ద్రమ్ములై
ప్రావృడ్ వర్షము లట్లు లోయలకు శోభల్ గూర్చు విన్నాణముల్.
దేవా. కంటిమి యిట్టి లన్యగిరులం దెందేని విశ్వంభరన్?

## కొండమెట్లు

తిరుపతి వేంకటేశ్వరుని దివ్య దృగంతఝరీ పునీతమై
మురిసిన భక్తకోటి పదముల్ రచియించిన మిట్టపల్లముల్:
తరములుగా గడించిన పురాకృత పుణ్యనిధాన రాశికిన్
గురుతులుగా ధరించినవి కొండలు తిర్పతివేల్పునీడలో.

తిరుపతి మెట్లు పృథ్విని కుదించిన స్వర్గముఖోర్ధ్వమార్గముల్:
చరణము లా శిలాగ్రశకలమ్ముల పెన్గిలిగింతలో మహా
త్వరిత గతిన్ గమించు. గుడివాకిట చేరని లిప్తయేని దు
ర్భర యుగమట్లు నిగ్గనని వ్యర్థత కూర్చు త్రపానుభూతిచే.

## విభవము

కొండలపైని కాపురము. గోపురశృంగము పైడిదొంతరల్.
గుండిగనిండ ద్రవ్యముల కుప్పలు. నమ్రజనాళి కోరికల్
పండిన కన్గొనల్ పఱపు వెన్నెలచిన్నెల కెంపుసొంపులన్
నిండు ప్రభాతరాగముల నిద్దుర మేల్కొలుపుల్ భవన్నుతుల్.

నీ వాల్లభ్యము మించి యున్న దొకటే నీ భూరి కారుణ్యరే
ఖా వైశిష్ట్య మనన్య కోమలము: ప్రఖ్యాత ప్రసన్నాతి శో
భావంత మ్మగు నీ మహత్త్వపు టనంతత్వమ్ము బంధించు ప్ర
జ్ఞా వైచిత్రిని కూర్చుకొన్న దొక భక్తస్వాంత చైతన్యమే.

(మిగతా పై సంచికలో)

SAVE TAXES

CONSULT

DAMA VENKAIAH

FOR

Tax Planning
Accounting Services
Tax Preparation
Audit Representation
IRA/KEOGH Plans
Personal Financial Planning
Deferred Annuities
Tax Advantaged Investments
Income Splitting Devices
Estate Tax Planning

FINANCIAL SERVICES

(212) 359-7384

(212) 762-7173

01945 1284

HOME VIEWING HAPPINESS FROM

HVI

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

01845 1284

## KNOW THY ROOTS

### 10. EAST GODAVARI DISTRICT

Area: 10,807 sq.km; Population: 3,701,714; Location: Longitude:16°19'18°, Latitude: 81°29'-82°37'.

Rivers: Godavari and its tributaries, Eleru.
Rainfall: 1139 mm.
Literacy: Junior colleges-Govt. 15, Private 12, Colleges: Govt. Boys 7, Girls 1, Private. Boys 10, Girls 1.
Towns & Population: Rajahmundry City 216,514, Rajahmundry Municipality 51,235; Kakinada 226,642; Samarlakota 41,533; Amalapuram 38,997; Pithapuram 36,680; Peddapuram 33,882; Mandapeta 33,590; Tuni 33,204; Ramachandrapuram 30,920; Machavaram 13,656; Dhavaleswaram 20,952; Rajolu 10,700; Bandarulanka 9810; Ramaniahpeta 7,703; Suryaraopeta 6,861; Donkarayi 3,891.
Power: 242,042 kw. Hospitals: 20; Special Hospitals 2, Dispensaries 75; Primary Health Centers 28; Indian Medicine 56; Unani 4; Homeopathy 13.
Industries: Small Scale 2,424; Heavy to Medium 29; Capital 620,000,000 Rupees.
Food Production: 872,000 tons.
Specialities; Godavari canals, Cloth, Paper, Sugarcane Industries, Mangalore Tiles, Weighing Balances, Starch, Paper Mill, Black lead crucibles, Largest Road cum Rail bridge, Draksharam, Antarvedi, Ryali temples.



Saranya Rao

— లేడికి లేచిందే పరుగు —


KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK

565-2230
565-2118

GREETINGS
FOR
THE TELUGU FINE ARTS SOCIETY
from

G O M A C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496 11 A.M. - 5 P.M.

(212) 478-9208 7 A.M. - 9 A.M.

012451284

# కుందేలు-తాబేలు

చీమలు దూరగల చిట్టడవి. ఆ అడివిలో ఒక కుందేలూ, ఒక తాబేలూ— సముద్రమూ ఉప్పులాగా, ఎండా సూర్యుడూలాగా, పాలూ నీళ్ళులాగా రెండూ కలిసి మెలిసి, ఎంతో స్నేహంగా వుంటున్నాయి.

తాబేలు కుందేల్ని 'దేలూ' అనీ, కుందేలు తాబేల్ని 'బేలూ' అనీ ముద్దుగా పిలుచుకుంటూ ఆడుతూ పాడుతూ తిసగుతూ ముచ్చటగా వుంటున్నాయి. అయితే తాను ఈ కాలానికి తగ్గట్టుగా గొప్ప స్పీడు జంతువుననీ, తాబేలు వొట్టి బద్ధకిష్టి అనీ, నస అనీ, 'స్లో' అనీ కుందేలు అనుకుంటుంది. కుందేలుకి తొందరపాటు ఎక్కువ అనీ, నిదానంలేదనీ తాబేలు అనుకుంటుంది

ఓ రోజు రెండూ పాముల్లేని పుట్టని వేదిక చేసుకుని, నిదానంమీదా తొందరపాటుమీదా చర్చించుకున్నాయి. "నిదానం ప్రధానం" అని తాబేలూ "వేగమే వివేకం" అని కుందేలూ పట్టుగుద్ది వాదించుకున్నాయి. వాదనవల్ల ప్రయోజనం లేదని, పందెమే శరణ్యం అనుకున్నాయి. అడివి దాటిన తర్వాత ఒక వూరు వస్తుంది. ఆ వూరు ముందు ఏనాడూ జెండా ఎగరని పొడుగాటి స్తంభం కనిపిస్తుంది. రెండూ ఒక్కసారే బయల్దేరివెళ్ళి, ఆ స్తంభాన్ని ముట్టుకుని ఆగాలి. ఎవరు ముందువెళతారో అని పందెం!

"బేలూ! నీది నత్త నడక. నువ్వు నాతో పరుగుపందెం వెయ్యడం అనవసరం, అవివేకం" అంది కుందేలు.

"దేలూ! నువ్వు బాగా పరిగెత్తుతావు నిజమే. అంటే అంత తొందరపాటులో ఎక్కడో కాలుజారుతావు; పడతావు; నేను నిదానంగా వెళ్ళి గెలుస్తాను" అంది తాబేలు. సై అంటే సై అనుకొని, "ఒకటీ, రెండూ మూడూ" చెప్పుకొని బయలుదేరాయి. కుందేలు 'లాలాలా' అని పాడుకుంటూ, ఛెంగుఛెంగున గెంతుతూ అడవి దాటేసి, ఒక చెట్టు కనిపిస్తే, 'ఈ బేలుగాడు చేరే లోగా నేనీ నీడను విశ్రమించి నిదుర పోదునుగాక!' అని హాయిగా నవ్వుకుంటూ నిద్రపోయింది. తాబేలు నిదానంగా నడుస్తూ వచ్చి చూసేసరికి, గురకతీస్తూ నిద్రలో వున్న కుందేలు కనిపించింది. 'ఆహా! చూశావా దీని గర్వం! ఎలాగైనా నేనే గెలవాలి' అనుకుంది తాబేలు. నడక కాస్త స్పీడు హెచ్చించి రోడ్డుమీది కొచ్చేసరికి, వాహనాలూ అవీ తెగ తిరుగుతూ కనిపించాయి. తాబేలుకో ఆలోచన వచ్చింది. ఈ వాహనాలు దాటుకుంటూ, తప్పించుకుంటూ తను ఎలాగూ వెళ్ళలేదు. తను పందెం గెలవాలంటే ఒక్కటే రోడ్డు! ఏ బండో ఎక్కి వెళ్ళిందంటే, హాయిగా స్తంభం దగ్గర దిగిపోవచ్చు. తను ఎలా వెళ్ళిందో, నిద్రలో వున్న 'దేలు వెధవ' చూశాడు గనకనా!

ఒక మనిషి సైకిల్ మీద వెళ్తూ వుంటే, తాబేలు అతడ్ని ఆపి, విషయం చెప్పింది. "ఓస్, అంతేగదా" అని, అతను తాబేల్ని వెనకాల కారియర్ మీద కూచోబెట్టి, బయల్దేరాడు. సైకిలు చక్రాలు నాలుగు తిరుగుళ్ళు తిరిగాయో లేదో, వెనక చక్రం ఫాట్ మనడం, గాలి తుస్సుమనడం— జరిగిపోయాయి. మనిషి చిరాగ్గా చూశాడు "పొద్దున్నే గొప్ప బేరం దొరికావు. నీ బరువుకి చక్రం చూడు, ఎలా పేలిందో! దిగు దిగు" అని కోప్పడి, తాబేల్ని తోసేసి, తను సైకిలు తోసుకుంటూ వెళ్ళిపోయాడు మనిషి. తాబేలు ఉస్సురోమంది తర్వాత 'బస్సురో' మంది— ఓ బస్సొచ్చి ఆగగానే, జనం కాళ్ళమధ్య పడకుండా మెల్లిగా బస్సెక్కి, ఓ సీటు కింద పీఠం వేసింది. కాని, ఏం లాభం? బస్సు బయల్దేరలేదు. ఓవర్ లోడ్ చేశారని ఒక అధికారి వచ్చి కేసు రాసి, బస్సు డ్రైవర్నీ, కండక్టర్నీ లాక్కుపోయాడు. తన ఖర్మ అనుకుంది తాబేలు. 'ఈ వాహనాన్ని నమ్ముకోకుండా నా మానాన నేను నడిచిపోయినా స్తంభం చేరేదాన్నేమో!' అనుకొని నెమ్మదిగా దిగి, నిదానంగా నడుస్తూ వుంటే తనను చూసి హారన్ కొడుతూ ఆగిపోయిన లారీ కనిపించింది. "రోడ్డు మధ్యనుంచి నడుస్తావేం తాబేలూ పక్కకి పో" అని డ్రైవర్ కేకలు వేశాడు. తాబేలుకి ఆశ మళ్ళీ చిగిర్చింది. ఎలాగూ లారీ ఆగే వుందని విషయం చెప్పి తనకి కాస్త చోటిమ్మంది. సరేనన్నాడు డ్రైవరు. కొంత దూరం వెళ్ళేసరికి రోడ్డు మీద ఏదో పెద్ద అలజడి! పోలీసులు, జనం! ఏం జరిగిందో తెలియనక్కర్లేదుగాని, జనం వాహనాల్ని ఆపేస్తున్నారు. ఆ అలజడిని అదుపులో పెట్టడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. తాబేలు విసిగిపోయింది. ఈ ఆధునిక వాహనాల్నీ, మనుషుల్నీ నమ్ముకున్నందుకు బాధపడి లారీ దిగిపోయి, ఆ స్లోలోనే వీలైనంత స్పీడుగా నడవసాగింది.

నడిచీ నడిచీ తాబేలు స్తంభం చేరుకునే సరికి, "హేయ్" అని నిటారుగా ఎగిరి, చెవులు ఆడిస్తూ కుందేలు కనిపించింది. తాబేలు నిర్ఘాంతపోయి నిలబడిపోయింది!

"ఆహా! బేలూ! నీ వ్యవహారం అంతా నేను చూశాను. నువ్వు ఈ ఆధునిక వాహనాల్ని, జనాల్ని నమ్మి నన్ను మోసం చేదాం అనుకొన్నావు. కానీ చూశావా, నేను నా కాళ్ళని నమ్ముకొన్నాను. నా కాళ్ళమీద నేను నిలబడ్డం పరుగెత్తడమే నాకు తెలుసుగాని. నీలాగా కృత్రిమ వాతావరణాన్ని నమ్మడం నాకు తెలీదు! చూడు బేలూ ఒక నీతిచెబుతాను గ్రహించు నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డం, నడవడం నేర్చుకో. కృత్రిమ జీవితానికి అలవాటుపడితే, నీకూ మోసాలూ, అన్యాయాలూ అలవడతాయి సరే ఈ గోలంతా మనకెందుకుగాని, మన అడివికి మనం పోదాం పద" అని బేలూ, దేలూ కలిసి చెట్టాపట్టాలు వేసుకొని అడ్డదారిన చిట్టడవికి బయలుదేరాయి!

—రావి కొండలరావు

---

P L E A S E R E N E W M E M B E R S H I P F O R 1 9 8 5

☆☆

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A Non-profit Organization)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

Member: Mr/Mrs. Dr/Ms. ________________ Last ________________ First

Spouse: Mr/Mrs. Dr/Ms. ________________ Last ________________ First

Children/ Date of Birth ________________ ________________

________________ ________________

________________ ________________

Address: ________________________________ No./Street/Apt. No.

________________________________ City/State/Zip Code

Phone: ________________________________

Occupation: ________________ Member's ________________ Spouse's

I do not have any objection to publish MY NAME/ SPOUSE'S NAME/CHILDREN'S NAME/CHILDREN'S AGES/ ADDRESS/PHONE NUMBER/MY OCCUPATION/SPOUSE'S OCCUPATION in your annual membership directory.

Date ________________ Signature ________________

---

Membership: ( ) Life $100.00, ( ) Family $15/yr.
( ) Single $10/yr, ( ) Student $5/yr.

Children above 18 and working should obtain separate membership.

Mail Checks to: Dr. R.K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960

Phone:
(201) 267-1764

---

ANSWERS TO SMALL QUIZZES

1. FOOL
2. "A BROWN FOX QUICKLY JUMPED OVER A LAZY HOG." This sentence contains A to Z.

# పిచ్చోడి స్వర్గం

[1978లో సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన ఇసాక్ బాషెవిస్ సింగర్ రాసిన కథ ఇది. పిల్లల్ని జాగ్రత్తగా ఎలా పెంచాలో తెలియజేస్తూ గమ్మత్తుగా రాసిన కథ. —రచయిత]

ఎప్పుడో, ఎక్కడో ఒక ధనికుడుండేవాడు ఆయన పేరు కాడిష్. ఆయనకి ఒక కొడుకు. పేరు– అట్జల్. అట్జల్ పొడుగ్గా, నల్లటి ఒత్తైన జుట్టుతో నల్లటి కనుపాపలతో చాలా ఆకర్షణీయంగా ఉండేవాడు. ఇంకా వాళ్ళింట్లో ఓ దూరపు బంధువు. అక్సా అనే అనాధ బాలిక కూడా ఉండేది. అక్సా నీలి కళ్ళతో బంగారు రంగు కేశాలతో అందంగా ఉండేది. ఒకే వయసుగల వారవటంచేత కలసి తింటూ ఆడుతూ పాడుతూ ఉండేవారు.

కాని వాళ్ళు పెద్దవాళ్ళయ్యాక అట్జల్ అకస్మాత్తుగా జబ్బుపడ్డాడు. అది ఇంతకు ముందు ఎవరూ కనీ వినీ ఎరగని జబ్బు. అట్జల్ తాను చనిపోయాననుకునే వాడు.

ఇదెలా జరిగిందంటే– చిన్నప్పుడితని కొక ముసలి ఆయా ఉండేది. ఆవిడెప్పుడూ ఇతనికి స్వర్గానికి సంబంధించిన కథలు తెగచెప్పేది స్వర్గంలో అసలు చదవాల్సిన పని, పని చేయాల్సిన అవసరమే ఉండదని. అక్కడి వారు ఖరీదైన మాంసాహారాలనే భుజిస్తారనీ. స్వర్గవాసుల కోసం దేవుడు ప్రత్యేకంగా ఉంచిన మధుపానాలనే సేవిస్తారనీ, వారికే పనీ ఉండదనీ. పగలు ఎంత ఆలస్యంగానైనా సుఖంగా నిదుర లేవవచ్చుననీ- ఇలా రకరకాలుగా కల్పించి చెప్పేది. అట్జల్ లేత మనసుకి అదంతా గాఢంగా హత్తుకుంది.

స్వభావరీత్యా అట్జల్ చాల సోమరి. ప్రొద్దుటే లేవటం, చదవటం అతడికి ఇష్టముండేది కాదు. పెద్దయ్యాక తండ్రి వ్యాపారం తను చూడాల్సి వుంటుందని అతడికి తెలుసు. అందులో అట్జల్‌కి బొత్తిగా ఆసక్తిలేదు.

స్వర్గ సుఖాలన్నీ అనుభవించాలంటే చావే మార్గమని ఆ లేత మనసుకి బాగ పట్టేసింది. అందుకని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగాచనిపోవాలని అనుకున్నాడు. దాని గురించి ఎంతగా ఆలోచించాడంటే, కొంత కాలానికి తాను చనిపోయాననే అనుకోసాగాడు. అతని తల్లిదండ్రులు చాల వ్యధచెందారు. అక్సా అయితే రహస్యంగా ఏడిచేది. తను బ్రతికే ఉన్నాడని వాళ్ళెంత నమ్మింప జూసినా అట్జల్ నిరాకరించేవాడు. పైగా "చూడండి నన్ను! నేను చనిపోయాను. నన్ను పాతిపెట్టండి. మీ అజ్ఞానం వల్ల నేను స్వర్గనికి వెళ్ళలేక పోతున్నా" అనేవాడు. చాల మంది వైద్యులు వచ్చి పరీక్షించి, "తింటూ, మాట్లాడుతూ వుంటే చనిపోయినట్టు కాదు. నీవు బ్రతికే వున్నావు" అని ఎంత నమ్మించినా వినేవాడు కాదు. అంతకు ముందే అతను, తినటం, మాట్లాడటం చాల తగ్గించేశాడు. ఇలా ఐతే కొడుకు నిజంగానే పోతాడని అతని తల్లిదండ్రులకు భయం పట్టుకుంది

చేసేదిలేక కాడిష్ ఒక స్పెషలిస్ట్ డాక్టర్‌ని కలిసి సంగతంతా చెప్పాడు. ఆ డాక్టరుగారి పేరు యోట్జ్. మేధావి అని పెద్దపేరు ఆయనకి ఆయన వారం రోజుల్లో అబ్బాయిని బాగుచేస్తానన్నాడు- కాకపోతే తను చెప్పే వాటన్నిటినీ- ఎంత విభ్రాంతి కల్గించేదైనా- చెయ్యాలన్నాడు. తండ్రి అన్నిటికీ ఒప్పుకొని, డాక్టరు ఆ రోజే ఇంటి కొచ్చేటట్టు మాట్లాడి, ఇంటికెళ్ళి, భార్యని, అక్సాని, పనివాళ్ళని డాక్టరు ఏమి చెప్పితే అది– మారుమాట్లాడకుండా అన్నీ చేసేటట్లు కట్టుదిట్టం చేసాడు.

డాక్టర్ యోట్జ్ వచ్చిన తర్వాత ఆయన్ని అట్జల్ గదికి తీసుకెళ్ళారు ఉపవాసాలవల్ల నీరసించి, పాలిపోయి, చిక్కి, వున్న అబ్బాయిని డాక్టరు ఒక చూపు చూసి "ఇదేమిటి? శవాన్ని ఇంకా ఇంట్లో వుంచారు. త్వరగా కర్మకాండ అంతా పూర్తి చేయండి" అన్నాడు.

ఈ మాట వినగానే ఇంట్లో వాళ్ళంతా భయభ్రాంతు లయ్యారు. కాని అట్జల్ ముఖం వెలిగిపోయింది. "చూసారా! నే చెప్పిందే నిజం" అన్నాడు.

డాక్టర్ యోట్జ్ చెప్పింది గుర్తుంచుకొని కాడిష్, అతని భార్య, అట్జల్‌ని పాతిపెట్టే సన్నాహాలు చేయటానికి వెళ్ళారు. డాక్టరు స్వర్గాన్ని పురిపించేలా ఒక గదిని తయారు చెయ్యమన్నాడు వాళ్ళని. గోడలనీ తెల్లటి. మెరిసే గుడ్డతో బిగించాలి. కిటికీలు మూసివేసి పరదాలు వేసి పెట్టాలి. కొవ్వొత్తులు రాత్రింబవళ్ళు వెలిగించాలి. నౌకర్లు తెల్లటి బట్టల్లో. రెండువైపులా తెల్లటి రెక్కలతో దేవదూతలను తలపించాలి.

అట్జల్‌ను శవపేటికలో పెట్టి, ప్రార్ధనా తతంగమంతా చాల మామూలుగా జరిపించారు. అట్జల్ సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయి దాంట్లోనే నిద్రపోయాడు. ఆతనికి మెలకువ వచ్చేసరికి స్వర్గాన్ని మరిపించే గదిలో ఉన్నాడు.

"నేనెక్కడున్నాను?" అన్నాడు.

"స్వర్గంలో ప్రభూ"- దేవదూతలు.

"నాకు చాల ఆకలిగా ఉంది. వేల్ చేప ముక్కలు, ప్రత్యేకంగా తయారైన మధువు కావాలి"- అట్జల్

దేవదూతలలో ఒక పెద్ద చప్పట్లు కొట్టగానే చాలమంది దూతలు రెక్కలతో, సూర్యకిరణాల్లా మెరిసిపోతూ బంగారు పళ్ళెల్లో రకరకాల మాంసాహారాలు. చేపల కూర, పళ్ళతో వస్తే, ఇంకొక దూత తెల్లటి గడ్డంతో, వజ్రవైఢూర్యాలు పొదిగి వున్న బంగారు పాత్రలో మధుపానీయంతో, వెనక సన్నటి సంగీతం వినిపిస్తుండగా, అట్జల్ ఎదుట హాజరైనారు.

అట్జల్ తృప్తిగా తిన్నాడు. ఆ తర్వాత విశ్రాంతి కావాలన్నాడు. ఇద్దరు దేవతలు అతనికి సుగంధ స్నానం చేయించి, రాజులు వేసే బట్టలు తొడిగి, ముఖమల్ పరుపులున్న మంచం మీద సాటిన్ తెరలు వేలాడుతుండగా - పడుకోబెట్టారు. అట్జల్ తృప్తిగా సంతోషంగా నిద్రపోయాడు.

అతను లేచేసరికి తెల్లవారబోతూంది. అన్ని తలుపులు వేసి వున్నాయి కొవ్వొత్తులు వెలుగుతున్నాయి. ఇతను లేవటం చూసి దేవదూతలు ముందురోజు తెచ్చినటువంటి ఆహార పానీయాలే మళ్ళీ తెచ్చి అతని ముందు పెట్టారు.

అట్జల్ వాటిని చూసి, "మీకిక్కడ పాలు, కాఫీ, రొట్టె వెన్నలాంటివి ఉండవా?" అని అడిగాడు.

"లేదు ప్రభూ, స్వర్గంలో మాకిలాంటి ఆహారమే ఉంటుంది" దేవతలు.

"తెల్లవారిందా? లేక ఇంకా అర్ధరాత్రేనా ఇప్పుడు?"

"స్వర్గంలో పగలూ, రాత్రి ఉండవు ప్రభూ!"

అట్జల్ మళ్ళా - చేప, మాంసంకూర, పళ్ళుతిని మధువు తాగేడు. కాని మొదటి రోజంత సంతృప్తిగా లేదతనికి. అయినా "టైం ఎంతైంది" అని అడిగాడు.

"స్వర్గంలో కాలం ప్రసక్తిలేదు ప్రభూ"

"నేనిప్పుడేం చెయ్యాలి మరి?"

"ఇక్కడ ఎవ్వరూ ఏమీ చెయ్యరు ప్రభూ."

"మిగతా స్వర్గవాసులంతా ఏరీ?"

"స్వరంలో ప్రతి కుటుంబానికి వేరే వేరే చోట్లుంటాయి, ప్రభూ."

"మరి వీళ్ళెవరూ ఒకళ్ళనొకళ్ళు కలుసుకోరా?"

"వుహూఁ! వెళ్ళాలంటే చాలా చాలా దూరం. ప్రభూ. కొన్ని వేల సంవత్సరాలు పడుతుంది."

"అయితే మా కుటుంబం ఎప్పుడొస్తుం దిక్కడికి?"

"మీ నాన్నగారి కింకా ఇరవై సంవత్సరాలున్నాయి. అమ్మగారికి ముప్పై సంవత్సరాలు. వాళ్ళు బ్రతికున్నంత వరకూ ఇక్కడికి రాలేరు."

"అక్సా ఎప్పుడొస్తుంది?"

"ఆమె ఇంకా యాభై సంవత్సరాలు బ్రతకాలి."

"అప్పటి వరకూ నేనిక్కడ వంటరిగానా?"

"అవును ప్రభూ."

కొంతసేపాగి, అట్జల్ తలాడించి "భూలోకంలో అక్సా ఇప్పుడేం చేస్తుంది?" అనడిగాడు

"ప్రస్తుతం మీకోసం ఏడుస్తోంది. కాని కొంతకాలాని కావిడ మిమ్మల్ని మరచిపోయి ఇంకో యువకుణ్ణి పెళ్ళాడుతుంది. భూలోకంలో జీవితం అంతే."

అట్జల్ లేచి ఇటూ ఇటూ పచార్లు ప్రారంభించాడు జీవితంలో మొదటిసారిగా ఏదో చెయ్యాలనే తపన మొదలైంది. కాని తను స్వర్గంలో ఏమీ చేయలేడు. తండ్రికి దూరమయ్యాడు. తల్లిని చూడాలని తపన, అక్సాకోసం తహతహ, చదవాలని కోరిక, సుదూర ప్రయాణాలు చేయాలని ఆశ, గుర్రపు స్వారీ చేయాలనీ, స్నేహితులతో మాట్లాడాలనీ — ఇవన్నీ ఎలా తీరేను! తన దుఃఖాన్ని ఎక్కువసేపు దాచలేకపోయాడు. ఒక నౌకరుతో– "జీవితం నేననుకున్నంత చెడ్డది కాదని ఇప్పుడే తెలిసింది" అన్నాడు.

"జీవించటం కష్టం ప్రభూ! అక్కడ చదవాలి, పని చేయాలి, వ్యాపారాలు చేయాలి. ఇక్కడైతే ఏమీ చేయనక్కరలేదు. సుఖమే సుఖం!"

"ఈ సుఖంకన్నా కర్రలు కొట్టి, రాళ్ళు మోయటమే నయం. ఇలా ఎంత కాలం?

"ఎప్పటికీ, ప్రభూ."

అట్జల్ దుఃఖంతో జుట్టు పీక్కుని "ఇలా ఎప్పటికీనా, దాని బదులు నేను చస్తాను"

"చచ్చినవాడు మళ్ళీ ఎలా చస్తాడు, ప్రభూ."

ఎనిమిదవరోజు అట్జల్ దుఃఖంలో మునిగి వుండగా-ముందే అనుకున్న ప్రకారం, ఒక నౌకరు అతని దగ్గరకొచ్చి "ప్రభూ, పెద్ద తప్పు జరిగిపోయింది. మీరు చావలేదు. ఇప్పుడే మీరు స్వర్గాన్ని వదిలి వెళ్ళాలి" అన్నాడు.

అట్జల్ "నేను బ్రతికే ఉన్నానా?"

"అవును, ఇప్పుడే మిమ్మల్ని భూలోకానికి తీసుకెళ్తాను."

అతని సంతోషానికి మేరలేదు. ఆ నౌకరు అతని కళ్ళకు గంతలు కట్టి ఇంటి వరండాలో నాలుగుసార్లు తిప్పి, వేరే గదిలోకి తీసుకెళ్ళి కళ్ళ గంతలు విప్పాడు. అక్కడ అతని యింటి వాళ్ళంతా ఆత్రుతగా అతని కోసం ఎదురుచూస్తున్నారు.

వెలుతురు నింపుకున్న ఉదయం.

కిటికీల్లోంచి తొలిసూర్యకిరణాల వెలుగు తోటలోంచి పిట్టల కిలకిలరావాలు ఆనందం పట్టలేక అట్జల్ తల్లిదండ్రుల్ని ప్రేయసిని కౌగిలించుకొని ముద్దులు కురిపించాడు.

అక్సాను, "నన్నింకా ప్రేమిస్తున్నావా?" అని అడిగాడు.

"నిన్నెలా మరవగలను" అంది అక్సా.

"అయితే మనమింక హాయిగా పెళ్ళి చేసుకోవచ్చు" అన్నాడు.

ఆ తర్వాత, ఎనిమిది రోజులు జరిగిన పెళ్ళిలో ముఖ్య అతిధి- డాక్టర్ యోట్జ్. సంగీత వాయిద్యాల మధ్య, చుట్ట పక్కాల మధ్య, కానుకలు నిండిన ఒడితో, వాళ్ళిద్దరి సంతోషానికి అవధులు లేవు. పెళ్ళి తర్వాత డాక్టర్ యోట్జ్ తననే విధంగా తన 'స్వర్గం' నుంచి ప్రపంచంలోకి తెచ్చిందీ తెలుసుకొన్నాడు, అట్జల్. సోమరి తనం వదిలి, ఊరిలో బాగా పేరుపొందిన వ్యాపారి అని పించుకున్నాడు. తర్వాతి కాలంలో తన మనవలకి, ముని మనవలకి డాక్టరు యోట్జ్ తనను బాగుపర్చటానికి ఏం చేశాడో గాథలుగా చెప్తూ "ఇంతకీ స్వర్గంఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు-" అని ముగించేవాడు.

—స్వేచ్ఛానువాదం : యాస్మిన్

## కాలం

పారిపోతున్న పిల్లికూన అనుకుని
పట్టుకుందామని వెంబడించాను
దొరికింది చివరికి
ఎత్తుకుని చేతుల్లోకి తీసుకున్నాను
హత్తుకున్నాను రంగుల చారలకు
మురిసిపోతూ
ఇల్లా నా కౌగిట్లో ఒదిగిపోయి
చూడి పింజలాగా కదలకుండా వుండిపోదా
అనుకుంటుండగానే వొళ్ళంతా ముళ్ళపొద
ముందరికాళ్ళు పంజావిప్పి విప్పారవ్వాల
కళ్ళతో
గోళ్ళతో ముఖమంతా గీరేసి
ఒక్క గుంతులో కిందికి దూకేసి
"అమ్మదొంగా! నేను ఎవరికీ చిక్కను
ఎక్కడా ఆగను" అన్నట్లు
అందుకుండా పరుగు తీస్తోంది.
అది బెబ్బులి పిల్ల
అది గీసిన గీతల నెత్తురు చిందిన గాయాలు
మనిషి ముఖంమీద అరక దున్నిన
నాగటిచాలు.

—అమరేంద్ర

# ఉండాలోయ్ - ఉండాలి

- శ్రీ వేణుగోపాల్ ఈశ్వర
న్యూ ఆర్లీన్స్ - లూయీజియానా

దేముడికి గుడి - పిల్లలికి బడి
మొక్కకి దడి - తలుపుకి గడి
బిడ్డకి ఒడి - నడకకి వడి
ఉండాలోయ్ ఉండాలి

దేశానికి రాజు - రాజంటే మోజు
రాతకు పలక - తాతకు పిలక
వినాయకునికి ఎలుక ఉండాలోయ్॥
కూర్చుండికి కుర్చీ - కూరకు మిర్చి
పడుకుండికి పక్క - నోటిలోకి వక్క
పక్క నొక్క చుక్క - కాపలాకి కుక్క
ఉండాలోయ్ ఉండాలి
ఇంటికి చూరు - నూతికి నీరు
మంచానికి నవారు - మంచంపై శ్రీవారు
పెళ్ళికి తాళి, తాళికి ఆలి, ఆమెకు జాలి
ఉండాలోయ్ ఉండాలి
కూరకు తాళింపు - బట్టకు జాడింపు
మనిషికి పొగడింపు - బాజాకు వాయింపు
పాటకు రాగం, తానం, పల్లవి
ఉండాలోయ్ ఉండాలి
పిల్లికి కూన - పంటకు వాన
పోలీసుకు హేటు - ఆఫీసరుకి సూటు
సముద్రానికి పోటు - తాగడానికి వేటు (VAT)
ఉండాలోయ్ ఉండాలి
వంటకు నూనె - మందుకు తేనె
ఒంటికి బట్ట - పంటికి బలము
కంటికి కాటుక - గోడకు ఇటుక
నీటికి పటిక - ఇంటికి అటక
ఉండాలోయ్ - ఉండాలి
మనిషికి జ్ఞానం - మనసుకు ధ్యానం
తిండికి ధాన్యం - సరకుకి నాణ్యం
కప్పుకుండికి శాలువా - వేసుకునే కండువా
దాచుకుండికి బీరువా - పంట చేను కాలువా
నాలుగిళ్ళ మండువా ఉండాలోయ్॥
రాతకు పెన్ను - తలకొక పిన్ను
కుండకు మన్ను - చూపుకు కన్ను
ఉండాలోయ్ ఉండాలి
దీపానికి వత్తి - బట్టకు ప్రత్తి
మంగలికి కత్తి - కంసాలికి సుత్తి
దేమునిపై భక్తి - జన్మకు ముక్తి
ఉండాలోయ్ ఉండాలి

—— మిగతా పై సంచికలో

---

**నిరీక్షణ**

ఎన్నికల రోజుల్లో వాషింగ్టన్‌లో ఓ రెస్టారెంట్‌లో కనిపించిన చిన్నది ఇలా అన్నది— "తాను అభ్యర్థిగా నన్ను ఓటరుగా భావించుకోగల వ్యక్తి కోసమే నా నిరీక్షణ"

(212) 565-6516
OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

0184S1284

Happy New Year
Compliments of

Burra International, Inc.
Investment • Marketing • Consulting

7 West 18 Street
New York, NY. 10011

0284S0185

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

ANSWERS TO TELUGU JYOTHI'S QUESTIONS FROM P.5.

1. The three common games which are 'won' by going/moving backwards are : Tug of War; Rowing (boat race), and Backstroke (swimming).
2. The most populated city in the world now is Mexico City. According to experts on population, Mexico City will remain so for the next 20 years. This is supposed to be due to lack of proper birth control methods and the 'baby zoom' of 1980's in Mexico City. Shanghai was tops in population in 1980, Tokyo in 1979 and New York in 1978. At one time in 1960's Calcutta was the highest populated city.
3. John Adams and John Quincy Adams were father-son combination of Presidents of U.S.A. Franklin D Roosevelt and Theodore Roosevelt were not related to each other.
4. Hirakud dam in Orissa, India, north east of Andhra Pradesh; 15.748 miles long.
5. Hiroshima, Japan was atom bombed on 8.6.45 at about 8.15 am local time. The heat, the blast, and the radiation immeditely killed 118,000 people, and some 60,000 more people died of the bombs'effects within the next 5 years. Nagasaki Japan was atom bombed on 8.9.45 with similar effects and Japan surrendered immediately to prevent furthur civilian destruction. A stark skeleton of a building, which survivied the atom bomb blast in Hiroshima, with its bare walls is named as the Atom Bomb Dome and a peace Park has been constructed around it. A stone monument was erected there and that reads "Rest in Peace : The Mistake Shall Not Be Repeated".
6. Tijuana, Mexico. If you have guessed any other city - like Acapulco or Paris or Montreal, you are wrong. Tijuana is right on USA - Mexico border and only a few miles from San Diego. Everyday hundreds of buses with tourists cross the border for 'shopping' in Mexico, where local products are very very cheap as Mexican Peso went cartwheeling recently in World Money Market.
7. Bonny Clarity, a 10 year old kid who first answered an Ad in New York Times of April 4th, 1883, which stated"If you are interested to make a few bucks, here is a chance : Deliver this Newspaper to customers' houses and earn one cent per each copy delivered per day". Bonny was one of the first to apply and get the job.
8. It is in Sarsota, Florida, and not in Orlando, Florida, as many think. The world famous 'Circus World' and the training collge for Clowns are in Orlando.
9. Coco-Cola was 'invented' by one Dr John S Pemberton of Atlanta, Georgia in 1886. First it was sold as a 'pep' or a 'tonic' to a tired person at Jacob's Pharmacy from 5.8.86 onwards. The lingering taste and the stimulation by caffeine, made it a very popular drink and it spread like a wild fire all over. The exact composition of the Coco-Cola concentrate has been a secret and the Coco-Cola Company do not want disclose the secret to anyone. That was the very reason, Coco Cola withdrew from Indian market, when Sri Vajpai, then Minister for Interior, insisted on them to tell the secret.
10. Two humped camels, like white tigers are rare. They are seen only in certain parts of Central Asia. Most camels of India, Arabian countries are single-humped and are called Arabian Camels. The two humped camels are difficult to domesticate, with shaggy hair, seen often in groups in Gobi desert. They are called Bactrian. Contrary to common beleif, camels do not store water in their stomach or anywhere else. They are well known to travel long distances without food or water. The humps are actually storehouses of fat !
11. Allied forces carpet bombed Germany, especially Berlin to make a dent in the country's ecconomy as well as to cut their defense productions. Berlin was surrounded by Russian forces from East, and US, British and French troops from the West.When Germany ultimately surrundered, more than half of Berlin (west half) was under control of US and British forces, while Russian forces controlled the eastern half. The City was literally divided into two halves each one controlled by their 'yes' man. The wetern half of Berlin became more and more independent and people from Communist East Berlin started running away to wetern half in thousands, which the Communist Eastern Berlin did not like. So, they constructed a thick wall of concrete at enormous expense in 1961 and completed the same within weeks. They have shot and killed several thousands who tried to flee to the other side.

Continued.... P.19

TELUGU JYOTHI'S QUESTIONS : ANSWERS continued..

12. The largest/biggest carousel, "Columbia", is a double decker carousel located at Mariott's Great American Amusement Park, San Jose, California.
13. Lon Chaney Sr., a master of disguises, born on 1st April 1883 to deaf and mute parents, was nicknamed as 'Man of Thousand Faces'.
14. Titanic, the so called unsinkable ship, sank on 4.15.1912 south of Newfoundland, on her maiden voyage, when she hit an iceberg at 25 mph speed. More than 1500 people perished in that, including the ship's builder Mr Thomas Andrews. Peculiarly another ship by the same name sank practically in similar circumastances, some years before. Now nobody wants to name their ship Titanic
15. Not Atlantic City ! Miss USA contests started as Miss United States with the first beauty pageant taking place in 1880 at Rehoboth Beach, Delaware. Miss USA contest is also called as Miss America contest and now all 51 states participate. Miss World contest was started in 1963.
16. Thomas Alva Edison, who made more than 1100 inventions. Amongst the more notable ones, were phonograph (1877), electric light (1879)motion picture projector (1889). A memorial park is located at Menlo Park, NJ, in his glory.
17. Vatican City, covering an area of 0.17 sq.miles, located within the city limits of Rome.The Pontiff, the leader of all Catholics lives there. The total population is about 1500, and they have their own government, postal system, transportation etc.It has 75 Swiss guards and is totally independent from 2.11.1929, protected by treaties with many neighbouring countries.
18. The first commercial production of TV cum watch was started by Seiko of Japan in 1982. It has ½" screen and uses liquid crystal.
19. A and P stand for Great Atlantic and Pacific Tea Company, which started a grocery chain of stores in New York City in 1859.
20. Harward University, Cambridge, Massachusetts. It has the world's largest collection of library books.

WITH THE BEST COMPLIMENTS FROM

**FLUSHING CARPET CENTER**

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

353-5000

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

S P E C I A L   S A L E   I T E M S   E V E R Y   W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

NORTH JERSEY MUSIC LOVERS & TELUGU FINE ARTS SOCIETY

CONDUCT



# SRI SAINT THYAGARAJA ARADHANA DAY

## ON SATURDAY, JANUARY 5, 1985

## AT COMMUNITY CHURCH
## 354 ROCK ROAD, GLEN ROCK, N.J. 07452

PROGRAM

| | |
|---|---|
| 10:00 AM | PUJA by Kowtha A. Murthy |
| 10:30 AM | WELCOME ADDRESS by Jonnada Ramakrishna<br>MASTER of CEREMONIES - Mrs. Kamala Dorai |
| 10:40 - 12:00 | PANCHARATNA GANAM |
| 12:00 - 1:00 | L U N C H |
| 1:00 - 1:30 | INDIVIDUAL PARTICIPATION - CHILDREN<br>(Geetha, Varna, Swarajathi or Thyagaraja Composition) |
| 1:30 - 2:30 | MUSIC CONCERT<br>Simanthini Kauta - Vocal |
| 2:30 - 4:30 | INDIVIDUAL PARTICIPATION - ADULTS<br>(Thyagaraja Compositions only) |
| 4:30 - 5:00 | DANCE PERFORMANCES by CHILDREN<br>(Thyagaraja Compositions only) |
| 5:00 PM<br>5:10 PM | VOTE OF THANKS by Sankararao Polepalle<br>MANGALAM |

THOSE INTERESTED IN PARTIPATING MAY GIVE THEIR NAMES BEFORE DEC. 16, 1984 BY CALLING ONE OF THE FOLLOWING NUMBERS.

(201) 445-8254 (201) 445-3279
(212) 463-5472 (914) 357-4976

DIRECTIONS:
1- G.W. BRIDGE- RT 4 WEST AND FOLLOW-5-
2- G.S.PKWY SOUTH- EXIT 163 TO RT17S RT 4W AND FOLLOW-5-
3- G.S.PKWY NORTH- EXIT 160 TO PARAMUS RD TO RT4W.FOLLOW-5-
4- N.J.TPKE TO 80W TO 17N TO 4W AND FOLLOW -5-
5- 4W TO 208N EXIT MAPLE AVE. N (Glenrock) PROCEED 1/2 MILE TURN RIGHT TO ROCKROAD PROCEED ONE BLOCK TO CHURCH